క్లుప్తంగా

నాగుల కట్ట నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి భజన మందిరం ముందు భాగంలో నాగుల కట్ట నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గురుస్వాములతో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు పి.జే విజయ్‌కుమార్, బండ్లపల్లి ప్రకాష్, వేద పండితులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పట్టివేత

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని రావుల చెరువు చెరువు నుంచి అక్రమంగా ధర్మవరం పట్టణానికి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌ను తహసీల్దార్ యోగీశ్వరీ దేవి గురువారం సీజ్ చేశారు. అనుమతులు లేకుండా గరుసు మట్టిని తరలిస్తే చర్యలు చేపడతామన్నారు.

ఘనంగా కనకదాస జయంతి



కనకదాస చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కోటి బాబు, కురుబ కులస్తులు

బత్తలపల్లి: మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో గురువారం కనకదాస జయంతి నిర్వహించారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు తదితరులు కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగన్న, రాము, కమతం మహేష్, సురేష్, కోటి చంద్ర, గంటాపురం అప్పస్వామి, బండి నాగభూషణ, ఆంజనేయులు, పెదయ్య పాల్గొన్నారు.

దద్దుర్లతో కలకలం



చికిత్స పొందుతున్న విద్యార్థినులు

కదిరి అర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం 15 మంది విద్యార్థులకు శరీరంపై దద్దుర్లు రావడంతో కలకలం రేగింది. గమనించిన ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం, ఎంఈఓలు చెన్నక్రిష్ణ, ఓబుల్‌రెడ్డి విద్యార్థులను చికిత్స నిమిత్తం ఆటోలో ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు చికిత్స చేసి, అబ్జర్వేషన్ కోసం 8 గంటల పాటు ఆసుపత్రిలో పెట్టుకుని తిరిగి ఇళ్లకు పంపించారు. ఇవి అలర్జీతో వచ్చిన దద్దుర్లని భయపడాల్సిన అవసరం లేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ హుసేన్ తెలిపారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. షటిల్ ఆడుతుండగా చెట్టుపై కాకపడి అక్కడి నుంచి ఏదో పొడి రూపంలో తమపై పడిందని విద్యార్థులు చెప్పినట్లు తెలిపారు. అనంతరం వారికి దద్దుర్లు వచ్చాయని పేర్కొన్నారు.

పెయింటర్ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం రూరల్: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పెయింటర్ శ్రీనివాసులరెడ్డి గురువారం గొద్రెజ్ హెయిర్‌డై పౌడర్ నీళ్లలో కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు లివర్ వ్యాధితో బాధపడుతున్న శ్రీనివాసులరెడ్డి మద్యం తాగి ఇంటికి వచ్చాడు. భార్య రాధమ్మతో గొడవ జరిగింది. మనస్థాపానికి గురైన అతడు ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు అతడ్ని చికిత్స నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పట్టును ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న సెరికల్చర్ ఏడీఏ గీత

అమడగూరు: పట్టు పరిశ్రమను మరింత ప్రోత్సహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సెరికల్చర్ ఏడీఏ గీత పేర్కొన్నారు. గురువారం కస్సముద్రం గ్రామ పంచాయతీలో పట్టుబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. పట్టు శాఖ అధికారులు మాట్లాడుతూ.. రేషం షెడ్ల నిర్మాణాలకు మూడు కొలతలతో అత్యధికంగా సబ్సిడీ ఇస్తున్నామని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. గుడ్లకు మార్కెట్ ధర కంటే అదనంగా కల్పించే రాయితీ ధరల వివరాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, నాయకుడు శివశంకర్‌రెడ్డి, పట్టుశాఖ సిబ్బంది మస్తాన్, నాగేశ్వరయ్య, ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటా 'వై ఏపీ నీడ్స్ జగన్'



కదిరిలో కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



బత్తలపల్లి మండలం సంజీవపురంలో పార్టీ జెండా ఆవిష్కరణ



నల్లమాడ మండలం కురుమాలలో..



తాడిమర్రి మండలం నార్పింపల్లిలో పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఓడీచెరువులో..

కదిరి టౌన్: సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ పాలనను సీఎం జగన్ ప్రజల వద్దకు చేర్చారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి కొనియాడారు. గురువారం మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ రోడ్డు వార్డు సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి నజీమున్నీషా, శంకర్, మురళి, గంగాధర్ పాల్గొన్నారు.

బత్తలపల్లి: మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే తనను ఆశీర్వదించండి అని అడిగే దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. అందుకే రాష్ట్రానికి మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ పేర్కొన్నారు. గురువారం మండలంలోని సంజీవపురం సచివాలయంలో సర్పంచు కమతం వరలక్ష్మి అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయి మనోహర్, కార్యదర్శి నారాయణ, వీఆర్‌ఓ ప్రసాద్, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ గుర్రం వనజ, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సర్పంచు గోపాల్ పాల్గొన్నారు.

నల్లమాడ: కురుమాల సచివాలయంలో సర్పంచ్ లింగమూర్తి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో నాలుగేన్నర ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ వివరించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ మంజుల, నాయకులు అశోక్‌రెడ్డి, రెడ్డెప్ప, గిరిజాపతి, రాజారెడ్డి, రవిప్రకాష్, హబీబుల్లా, శంకర, మగ్దుంబాషా పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: మేకలచెరువు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సచివాలయ పరిధిలో సుమారు రూ.20.68 కోట్లతో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎంపీపీ రాము తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు కొత్తరంగారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, నాయకులు హరిప్రసాద్‌రెడ్డి, ప్రకాష్, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తాడిమర్రి: పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి గ్రామస్తులను కోరారు. నార్పింపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మండల సచివాలయాల కన్వీనర్లు అల్లే సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులుతో కలిసి పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, సర్పంచ్ నారాయణస్వామి, వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు, శంకర్‌రెడ్డి, రామకృష్ణ, వీరారెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని కటారుపల్లి సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో పార్టీ జెండా, పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో గృహసారథి వద్దిరెడ్డి కృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ ఉత్తన్న, స్కూల్ కమిటీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, వేమయ్య, పూల రామకృష్ణ, రాజన్న, ఆంజనేయులు నాయక్, ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీంద్రా నాయక్, బీసీ కన్వీనర్ లక్ష్మీనరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రాభివృద్ధి మరింత జరుగుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. తుమ్మల సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గత నాలుగన్నరేళ్లలో పథకాల చేకూరిన లబ్ధిని వివరిస్తూ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, నాయకుడు శివశంకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనరసమ్మ, రంగారెడ్డి, ఈఓఆర్డీ నసీమా, కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శాంతాబాయి కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రకాష్, నాయకుడు మధుసూధన్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంత నాయక్ పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మల్లాకాలువ పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ సులక రామయ్య, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ మమతాదేవి, ఎంపీటీసీ హనుమంతరెడ్డి, నాయకులు మురళీ, గంగాధర్, ఆదినారాయణ, కృష్ణారెడ్డి, సూరి, ఆదిశేషరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, బీసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగనన్నను గెలిపించుకోవాలని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ ఇందిరా బాల, మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, ఎంపీటీసీ కేశవనాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గొల్ల కేశవయ్య, గ్రామ సచివాలయం కన్వీనర్ రమణ, దేవేంద్రయాదవ్, గృహసారథులు రఘు, నారాయణ స్వామి పాల్గొన్నారు.

తలుపుల: మండలంలోని ఓబులరెడ్డిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామకృష్ణారెడ్డి, సర్పంచ్ సుమియా ఆధ్వర్యంలో పథకాల బోర్డు, పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫీనాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ కిరణ్‌మోహన్ రావు, అగ్రి బోర్డు చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, దివాన్‌వలి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు, జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: గాండ్లవారిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ , మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ మాలగుండ్ల భాస్కర్, ఎంపీటీసీ ఓబుళమ్మ, నారాయణ, సర్పంచ్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: పట్టణంలోని బోయ వీధిలో ఉన్న సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మీ, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఓడీచెరువు: మండల కేంద్రంలోని సచివాలయం -1లో సర్పంచు గోవిందు అధ్యక్షతన సంక్షేమ పథకాలను వివరించారు. 1,232 కుటుంబాలకు రూ.27.38 కోట్ల లబ్ధి చేకూరిందని ఎంపీపీ పర్వీన్ భాను తెలిపారు. కార్యక్రమంలో అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, టౌన్ కన్వీనర్ కృష్ణారెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జౌళిబాబా, మైనారిటీ సెల్ బాబ్‌జాన్, మారగానికుంట్ల మహబూబ్ బాషా, హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరం మండలం మల్లాకాలువలో..



బుక్కపట్నం మండలం కృష్ణాపురంలో..



తలుపుల మండలం ఓబులరెడ్డిపల్లిలో..



ధర్మవరంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లక్ష్మి



ముదిగుబ్బ మండలం గాండ్లవారిపల్లిలో..

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి



పేరూరులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



దుబ్బార్లపల్లిలో కనకదాసు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

రామగిరి: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాంటివని వాటిని రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఓ యజ్ఞంలా నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మరోసారి ఆయన్ను ఆశీర్వదించాలని కోరారు. గురువారం పేరూరులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో వందల హామీలు ఇచ్చి అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అయితే సీఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నారని కొనియాడారు. పరిటాల కుటుంబం 30 ఏళ్లుగా పదవులను అనుభవిస్తున్నా ప్రజలకు చేసింది మాత్రం శూన్యమన్నారు. ఓట్లు దండు కోవడానికి గ్రామాల్లో పర్యటించి ఎన్నికల తర్వాత కనబడకుండా పోతారన్నారు. త్వరలోనే రామగిరి బంగారు గనులు తెరిపించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

భక్త కనకదాసుకు ఘన నివాళి

మండలంలోని దుబ్బార్లపల్లిలో గురువారం కనకదాసు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యులు గోసే నాగార్జున, గొని మారుతీ ప్రసాద్, ఆది, గొర్రెల, మేకల ఫెడరేషన్ చైర్మన్ నరసింహాగౌడ్, ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలప్ప, చిత్రా వెంకటేష్ పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోండి

కనగానపల్లి: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న గ్యాస్ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రం కనగానపల్లి గురువారం శివరాం ఇండియన్ గ్యాస్ ఏజన్సీ నిర్వహించిన ఉజ్వల ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలి విడతగా 550 మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరైనట్లు ఏజన్సీ నిర్వాహకులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేల ప్రారంభోత్సవం

రామగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నసనకోట, దుబ్బార్లపల్లి, పేరూరులో రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేకున్నప్పటికీ రైతులు ఇబ్బందులు పడకూడదనే ఆయా పంచాయతీ కేంద్రాల్లో రైతు భరోసా కేంద్రాలను నిర్మించారన్నారు. కర్షకులకు కావాల్సిన మందులు, వ్యవసాయ పరికరాలు తదితర వాటిని ఆర్బీకేల ద్వారా అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. గతంలో పాలకులు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, అయితే నేడు గ్రామాల్లోనే విత్తనాలు దొరికే విధంగా చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమ్మ, జెడ్పీటీసీ సభ్యులు నాగార్జున, మారుతీప్రసాద్, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, సర్పంచులు మీనుగ నాగరాజు, రాజేష్, నరేంద్ర, నాయకులు రమేష్, కురుబ ముత్యాలప్ప, మోహన్, మల్లికార్జున, మొండెప్ప, లక్ష్మీనారాయణ, కర్రెన్న, జనార్ధన్, జయచంద్ర, రామాంజినేయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా తయారీ



మాట్లాడుతున్న ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ

గాండ్లపెంట: ఓటరు జాబితా తయారీలో బూత్‌లెవల్ (బీఎల్వోలు) అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కదిరి ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండల పరిధిలోని బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు ఎంత వరకు చేశారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డిసెంబరు 2, 3 తేదీల్లో ఆయా గ్రామాల పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. బీఎల్వోలు అందుబాటులో ఉండి ఓటరు నమోదు చేపట్టాలన్నారు. అదే సమయంలో మృతి చెందిన, వలసపోయిన, రెండు చోట్ల నమోదై ఉన్న ఓటర్లను గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హమీద్‌బాషా, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ముకుంద పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం రావాలని ఆర్డీఓ వంశీక్రిష్ణ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నరేంద్రకుమార్, ఎలక్షన్ డీటీ ముకుంద, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ వెంకట్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

రూ.16.80 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం



సమస్యలపై చర్చిస్తున్న కౌన్సిల్ సభ్యులు

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి పురపాలక సంఘం 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.16.80 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం లభించింది. గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తుంగ ఓబులపతి, కమిషనర్ రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులతో కలిసి బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ముందుగా 2023–24 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టారు. సమస్యలు పరిష్కరించడం లేదని పలువురు కౌన్సిలర్లు అధికారులపై మండిపడ్డారు. బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్‌మెంట్‌లలో నివాస గృహాల నుంచి పన్నులు రాబట్టడంలో విఫలమవుతున్న తీరును మున్సిపల్ విప్ సాయి గీత ఎండగట్టారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు పంపడం, వారి ఇంటికి అతికించడం అధికారులు ఎందుకు చేయడం లేదని సభ్యులు ప్రశ్నించారు. మున్సిపాలిటీ డంపుయార్డును వినియోగించుకోకుండా వ్యర్థాలు రోడ్ల పక్కన వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ సూర్య గౌడ్ కోరారు. మున్సిపల్ ఉపాధ్యక్షుడు తిప్పన్న, శ్రీలక్ష్మి సభ్యులు భాస్కర్ రెడ్డి, అనిత, వెంకటరమణమ్మ సమస్యలను ప్రస్తావించారు.

యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

చెన్నేకొత్తపల్లి: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం సమావేశం నిర్వహించి చెన్నేకొత్తపల్లి మండల అధ్యక్షుడిగా ఎం.కె.నబీ, ప్రధాన కార్యదర్శిగా వై.అమర్‌నాథ్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా గడ్డం రామ్మోహన్, ఉపాధ్యక్షుడిగా పరిమళ, కోశాధికారిగా బి. క్రిష్ణ తేజాతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.

పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

కదిరి టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు కుమ్మరవాండ్లపల్లికి చెందిన వల్లెపు శివయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి గురువారం కదిరి ఏరియా ఆస్పత్రిలో శివయ్య మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సాయంగా రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ మొత్తాన్ని వార్డు కౌన్సిలర్ రంగారెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

బాస్కెట్ బాల్ పోటీల్లో సత్తా చాటండి



పోటీల్లో పాల్గొనే బాలికల, బాలుర జట్లు

ధర్మవరం రూరల్: డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకూ చిత్తూరులోని పీఈఎస్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో 4వ అండర్-16 రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ జరగనుంది. ధర్మవరం బాల, బాలికల జట్లు పాల్గొంటాయని ధర్మాంబ బాస్కెట్ బాల్ అసోషియేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి, కార్యదర్శి హిదయతుల్లా, సంజయ్ తెలిపారు. బాలికల జట్టులో సల్మా కిరణ్మయి, నిఖ్య, నిఖిత, వైష్ణవి, ఖేజియా, మధుశ్రీ, యశస్విని, అంజున, అర్చన, శృతిహాసన్, అలేఖ్య, బాలుర జట్టులో విజయ్, జీవన్, అశోక్, కార్తీక్, లక్ష్మీ నరసింహ, రవితేజ, నంద, యేసురత్న, సాయి సంతోష్, ఉమా మహేష్, యాజ్‌బుద్ధ, మోక్షిత్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా

కదిరి: పట్టణంలోని హైపర్‌మార్ట్ ఎదురుగా టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా, కమిషనర్ శ్రీహరిబాబుకు వినతిపత్రం అందజేశారు. గురువారం చైర్‌పర్సన్ అధ్యక్షతన సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. టిప్పు సుల్తాన్ సేవలపై వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఎంఎస్ ఫయాజ్ కౌన్సిల్‌లో సుదీర్ఘంగా ప్రసంగించారు. కొందరు స్వార్ధ పరులు ఈ విషయంపై ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా అక్కడక్కడా లేనిపోని రాద్ధాంతం సృష్టిస్తున్నారన్నారు. ఎవరడ్డుకున్నా కదిరిలో టిప్పుసుల్తాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కాంట్రాక్టర్లు కొన్ని వార్డుల్లో మాత్రమే రోడ్లు, కాలువల పనులు చేస్తున్నారు. మిగిలిన వార్డుల్లో ఎందుకు పనులు చేయడానికి వారు ముందుకు రావడం లేదని కౌన్సిలర్ షబ్బీర్ కౌన్సిల్‌లో మండిపడ్డారు. అలాంటి కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని మున్సిపల్ వైస్ చైర్మెన్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తామని కమిషనర్ సమాధానమిచ్చారు. తుమ్మలరోడ్‌లో ఉన్న చెత్తం డంపింగ్ యార్డు ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన అజెండాలోని 9వ అంశాన్ని వాయిదా వేయాలని కౌన్సిల్ తీర్మానించింది.

ఆలయ నిర్మాణానికి విరాళం

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని గరుడంపల్లి వద్ద కాశీనాయన ఆశ్రమంలో గర్భగుడి నిర్మాణానికి గురువారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బడన్నపల్లి కేశవరెడ్డి, భాగ్యలక్ష్మి దంపతులు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. అదే విధంగా మారుతినగర్‌కు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి రూ.15 వేలు, కొత్తపేటకు చెందిన వడ్డే రవీంద్రరెడ్డి రూ.10 వేలు, చందమూరి చిన్న నారాయణ రెడ్డి రూ.10 వేల చొప్పున అందజేశారని ఆలయ కమిటీ అధ్యక్షుడు కనేకంటి శివారెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర చౌడప్ప తెలిపారు.

ఆర్టీసీ ఆదాయం పెంపునకు కృషి

పుట్టపర్తి టౌన్: ఆర్టీసీ సంస్థ ఆదాయం పెంపునకు ఉద్యోగులందరూ కృషి చేయాలని డిపో మేనేజర్ ఇనాయతుల్లా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ఏర్పాటు చేశారు. 2023 అక్టోబర్ నెలలో ఇచ్చిన సర్వీస్ టార్గెట్‌కంటే ఎక్కువ ఆదాయం సమకూర్చిన నలుగురు కండక్టర్లు, డీజిల్ పొదుపు చేసిన ముగ్గురు డ్రైవర్లకు నగదు పురస్కారాలు అందజేశారు. ఆర్టీసీని లాభాల బాటలో నడిపించాలని మేనేజర్ కోరారు. ప్రతిభ కనబరిచిన సురేష్, శ్రీనివాసులు, మహేంద్ర, శ్రీరాములు, శ్రీనివాసులు, నాగేంద్ర, కేశప్పను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీఐ పెద్దన్న, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.